## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆళ్లపల్లి, నవంబర్ 1: గుండాల, ఆళ్లపల్లి మండలాలకు గురువారం ఉదయం 7.00 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ లైన్ మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## బాధితులకు ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న నవీన్‌బాబు

మణుగూరు టౌన్, నవంబర్ 1: మండలంలోని కూనవరం పంచాయతీ అరుంధతినగర్ గ్రామంలో మిర్యాల రమేష్-పద్మ నిర్వహిస్తున్న కిరాణా దుకాణంలో బుధవారం షార్ట్ సర్క్యూట్ జరిగింది. సామగ్రి దగ్ధమైంది. బాధితులకు బీఆర్ఎస్ నాయకుడు బుద్దరాజు నవీన్‌బాబు బుధవారం రూ.4వేలు సాయం చేశారు.

బూర్గంపహాడ్, నవంబర్ 1: మండలంలోని ఒడ్డుగూడెం గ్రామస్తుడు మడకం ప్రసాద్ ఇటీవల మృతిచెందాడు. అతడి దశదిన కర్మ ఖర్చుల కోసం ఆ కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుడు నవీన్‌బాబు బుధవారం రూ.5వేలు ఇచ్చారు. సర్పంచ్ ఏనిక ప్రసాద్, నాయకులు వల్లభనేని రమణ, బ్రహ్మం, వెంకటేష్, కొయ్యాడ రాము తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న 'దిశ' సభ్యులు

అశ్వాపురం, నవంబర్ 1: స్థానిక కాల్వబజార్‌కు చెందిన నిరుపేదలకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ ఆధ్వర్యంలో సభ్యులు బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మేరి, లలిత, లత, సమ్మక్క, అరుణ, కళావతి, చిన్న పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి

పెనుబల్లి, నవంబర్ 1: మండలంలోని వీఎం.బంజర్ సోమ్లానాయక్ తండాకు చెందిన కౌలు రైతు ఇస్లావత్ రాంబాబు(40) బుధవారం పొలంలో విద్యుత్ మోటర్ ఆన్ చేస్తుండగా షాక్ తగిలింది. అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదైంది.

## 'బీసీలు ఐక్యంగా ఉండాలి'

అశ్వాపురం, నవంబర్ 1: పినపాక నియోజకవర్గంలోని బీసీలంతా ఐక్యంగా ఉండాలని, తమకు అండగా ఉండే నాయకులకు మద్దతుగా నిలవాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు కోరారు. మండలంలోని మొండికుంటలో బుధవారం గంగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. నాయకులు నిదానపల్లి బాలకృష్ణ, ఐతంరాజుల ఉపేందర్, సర్వే కల్యాణ్, సర్వ కృష్ణ, సైదులు, బైరు కుమారస్వామి పాల్గొన్నారు.

## సంకట చతుర్థి ప్రత్యేక పూజలు



విఘ్నేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు

మణుగూరు టౌన్, నవంబర్ 1: మండలంలోని సాయినగర్ సాయిబాబా మందిరంలో, విజయ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు పవన్‌కుమార్ శర్మ, సాయిగణశర్మ బుధవారం సంకట చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.



సారపాక: సమావేశంలో మాట్లాడుతున్న రేగా కాంతారావు



మణుగూరు టౌన్: కండువా కప్పి ఆహ్వానిస్తున్న రేగా కాంతారావు

## ప్రజాశీర్వాదమే బలం..

# కార్యకర్తలే బలగం

**బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు**

సారపాక/బూర్గంపహాడ్, నవంబర్ 1: ''నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమే నా బలం. బీఆర్ఎస్ కార్యకర్తలే నా బలగం'' అని బీఆర్ఎస్ పినపాక అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. మండలంలోని లక్ష్మీపురంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరికీ సీఎం కేసీఆర్ చలువతో మేలు జరిగిందన్నారు. ఆయన నేతృత్వంలో రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కార్యకర్తలు అహర్నిశలూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ వెళ్లి వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. బూర్గంపహాడ్ ప్రాంతంలో కరెంటు సరఫరా ఎటపాక నుంచి జరుగుతున్నందున, 132/11 కేవీ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సోంపల్లిలో రూ.30కోట్లతో చెక్‌డ్యాం నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని, పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. సారపాక ఐటీసీ పీఎస్‌పీడీలో 8వ ప్లాంట్ ప్రారంభమైతే ఎంతోమంది స్థానిక యువతకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఈ విషయమై ఇప్పటికే యాజమాన్యంతో మాట్లాడినట్లు చెప్పారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటున్న తనకు వారి (ప్రజల) నుంచి ఆశీర్వాదం లభిస్తుందని అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గిరిజనులు, గిరిజనేతరులకు సంబంధించిన అసైన్డ్ భూములపై ఆంక్షలు సడలిస్తామని పార్టీ మ్యానిఫెస్టోలో కేసీఆర్ హామీ ఇచ్చారని అన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, వారి మద్దతు సంపాదించాలని కోరారు. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్తా ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నాన్ని రేగా కాంతారావు ఖండించారు. కాంగ్రెస్‌కు దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలే తప్ప హత్యారాజకీయాలు చేయడం.. చేతగానితనానికి నిదర్శనమని అన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు-నాయకులు కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి, బిక్కసాని శ్రీనివాసరావు, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, వల్లూరిపల్లి వంశీకృష్ణ, పొడియం ముత్యాలమ్మ, తుపాకుల రామలక్ష్మి, భూక్యా భారతి, భూక్యా శ్రావణి, సోహెల్‌పాషా, గోనెల నాని, కొనకంచి శ్రీను, పొడియం నరేందర్, బిజ్జం శ్రీనివాసరెడ్డి, పోతిరెడ్డి గోవిందరెడ్డి, మేడం లక్ష్మినారాయణరెడ్డి, చిన్నపరెడ్డి, చేతుల పెద్ద వీర్రాజు, బెజ్జంకి కనకాచారి, బాలి శ్రీహరి, గుల్‌మహ్మద్, ఖాదర్, ఎల్లంకి లలిత పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

మణుగూరు టౌన్, నవంబర్ 1: మండలంలోని సమితి సింగారం పంచాయతీ వివేకానంద నగర్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 కుటుంబాల వారు బుధవారం ఎమ్మెల్యే, పినపాక అభ్యర్థి రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నాయకులు యాకూబ్ షరీఫ్, బాబ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటి ప్రచారం

మణుగూరు టౌన్, నవంబర్ 1: రేగా కాంతారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని 143వ బూత్‌లో ఇన్‌చార్జి తాతా రమణ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బోశెట్టి రవిప్రసాద్, గుర్రం సృజన్, తురక రామకోటి, మాదేవి అశోక్, కనతల మహేష్, రాము, అనిల్, చెరుకుపల్లి మీన, రాయపూడి మని, బానోత్ పుష్పలత, అనూష తదితరులు పాల్గొన్నారు.

సారపాక, నవంబర్ 1: రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. సారపాకలోని భాస్కర్‌నగర్, కోయగూడెం, తాళ్లగొమ్మూరు, ఇరవెండి, మోతేపట్టీనగర్ గ్రామాల్లో బుధవారం ప్రచారం చేశారు.

ఆళ్లపల్లి, నవంబర్ 1: మండలంలోని అనంతోగు, ఆళ్లపల్లి, మర్కోడు గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు ఆధ్వర్యంలో నాయకులు-ప్రజాప్రతినిధులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని, అందిన సంక్షేమ ఫలాలను, వీటి వెనుక ఎమ్మెల్యే రేగా కాంతారావు కృషిని ప్రజలకు వివరించారు. కొండ్రు మంజుభార్గవి, వెంకటేశ్వర్లు, శంకర్‌బాబు, నరసింహారావు, ప్రేమకళ, వెంకటనారాయణ, బాబా, వెంకటేశ్వర్లు, ఖయ్యూం, భద్రం, సతీష్, ఆరిఫ్, హఫీజ్, రాము, కృష్ణ, నారాయణ, రాంబాబు, సత్యం, నరేష్, రాము, సమ్మయ్య, సందీప్, సాయి, రాకేష్, పవన్, వేణు పాల్గొన్నారు.

పినపాక, అక్టోబర్ 31: మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఉప్పాక, సీతంపేట, బోటిగూడెం గ్రామాల్లో బుధవారం జరిగిన ప్రచారంలో నాయకులు కొండేరు రాము, వీరముష్టి పురుషోత్తం, భిక్షం తదితరులు పాల్గొన్నారు.



సారపాక: భాస్కర్ నగర్‌లో ప్రచారానికి వెళ్తున్న నాయకులు



మణుగూరు టౌన్: ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పినపాక: సీతంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆళ్లపల్లి: ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు